క్లుప్తంగా

అమడగూరు ఎంపీడీఓగా మునెప్ప

అమడగూరు: మండల ఎంపీడీఓగా మునెప్ప శనివారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈఓఆర్డీగా ఉన్న నసీమా ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఉండేవారు. జనరల్ బదిలీల్లో భాగంగా రెగ్యులర్ ఎంపీడీఓగా మునెప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్‌రెడ్డిని నూతన ఎంపీడీఓ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐ వెంకటనారాయణ, మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శేషూరెడ్డి, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఆదినారాయణ, నాయకులు రంగారెడ్డి, నరసింహారెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

త్వరలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎంపీడీఓ శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీలో ఎంపీడీఓతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, ఏపీఓ కుందానం ఆదెప్ప పర్యటించారు. కాలనీలో నెలకొన్న నీటి సమస్యపై కాలనీవాసులతో చర్చించారు. మంచినీటి పైపులైన్ వేసేందుకు కొలతలు వేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మిని ఆదేశించారు. కాలనీలో కొలతలు వేసి త్వరలోనే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

'మానవత' సేవలు విస్తరిస్తాం

ఎన్పీకుంట: రాబోవు రోజుల్లో 'మానవత' స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను మరింత విస్తృతం చేస్తామని సంస్థ మండల అధ్యక్షుడు కె.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నాగార్జున ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో 'మానవత' డైరీని ఆవిష్కరించారు. బాడీ ఫ్రీజర్ల పంపిణీ, మెడికల్ క్యాంపుల నిర్వహణ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సీఎం గంగిరెడ్డి, సీఎం రామచంద్రారెడ్డి, రెడ్డప్పరెడ్డి, సిద్దారెడ్డి, గంగాధర్ యాదవ్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఇంటింటికీ పథకాలు అందించడమే లక్ష్యం

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేశారని.. వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందేలా చూసేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 8వ వార్డులో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు. వీధిలైట్లు పడలేదని వాటిని మార్చాలని కోరారు. హౌసింగ్ బిల్లులు పడలేదని పలువురు లబ్ధిదారులు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హౌసింగ్ అధికారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో పడేలా చూడాలని ఆదేశించారు. వార్డుల్లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా సచివాలయ సిబ్బంది చూడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలులో భాగంగా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

సంక్షిప్త సమాచారం

శుభకార్యం

పుట్టపర్తి: బుక్కపట్నానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. వధూవరులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణిని ఆశీర్వదించారు. ఇదే గ్రామానికి చెందిన వలంటీర్ ప్రభాకర్ రెండు రోజుల కిందట ఆకస్మికంగా మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బుక్కపట్నం సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డిని కలిశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, లాయర్ నాగమల్లీశ్వర్‌రెడ్డి, పతంజలి పాల్గొన్నారు.

8న ప్రత్యేక సమావేశం

బత్తలపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 8వ తేది ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శ్రీదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.బత్తలపల్లి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశంతో పాటు అధ్యక్షుడి ఎన్నిక నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యులు, కో–ఆప్షన్ మెంబర్ హాజరు కావాలని కోరారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రశాంతి నిలయం: బ్రాహ్మణపల్లి సచివాలయం పరిధిలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలి

కొత్తచెరువు: జగనన్న కాలనీల్లో ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని మండల ప్రత్యేక అధికారి శివరంగప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మైలసముద్రం, జగనన్న లేఔట్‌లను పరిశీలించారు. ఇప్పటి వరకు కాలనీల్లో నిర్మించుకున్న ఇళ్లను పరిశీలించి, ఇంకా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరగా బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసీల్దార్ రామాంజినేయులు రెడ్డి, ఎంపీడీఓ సిద్దారెడ్డి, ఏఈ రమణారెడ్డి పాల్గొన్నారు.

కనగానపల్లి: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను శనివారం మండల ప్రత్యేకాధికారి శివారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలోని మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నీరు, విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు



లింగమయ్య



రూప్లానాయక్



అమీర్‌బాషా



మనోహర్‌రెడ్డి



చెన్నకృష్ణారెడ్డి



రామచంద్ర



ప్రభావతి

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తిస్తుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రైతు, యువత, మహిళా సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కో సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులుగా 23 మందిని ఎంపిక చేశారు. ఎస్సీ అనుబంధ కమిటీ అధ్యక్షుడిగా మామిళ్లకుంట క్రాస్ లింగమయ్య, ఉపాధ్యక్షుడిగా కొత్తచెరువు గిరిబాబు, బండ్లపల్లి గంగాద్రి ఎంపికయ్యారు. ఎస్టీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా బండ్లపల్లి రూప్లానాయక్, ఉపాధ్యక్షులుగా తిరుమలదేవరపల్లి చినవెంకటరాముడు, కొడపగానిపల్లి గోపాల్‌ను ఎంపిక చేశారు. మైనార్టీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా కొత్తచెరువు అమీర్‌బాషా, ఉపాధ్యక్షులుగా కొడపగానిపల్లి అజంతుల్లా, కొత్తచెరువు పిండిమిషన్ బాషా ఎంపికయ్యారు. బీసీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా బండ్లపల్లి రామచంద్ర, ఉపాధ్యక్షులుగా కొత్తచెరువు అశోక్ కుమార్, కేశాపురం విశ్వనాథ్‌ను ఎంపిక చేశారు. రైతు విభాగం కమిటీ అధ్యక్షుడిగా పోతులకుంట మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తిరుమలదేవరపల్లి రాజారెడ్డి, లింగారెడ్డిపల్లి భాస్కర్ ఎంపికయ్యారు. యూత్ విభాగం కమిటీ అధ్యక్షుడిగా తిరుమలదేవరపల్లి చెన్నకృష్ణారెడ్డి , ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డిపల్లి సుధాకర్, కొడపగానిపల్లి వినోద్ కుమార్‌రెడ్డిని ఎంపిక చేశారు. మహిళా విభాగం కమిటీ అధ్యక్షురాలిగా కొత్తచెరువు ప్రభావతి, ఉపాధ్యక్షురాళ్లుగా మీర్జాపురం కుమారి, తిరుమలదేవరపల్లి గౌరమ్మ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవ రెడ్డికి నూతన కమిటీల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.